జిల్లాలో కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ భగ్గుమన్నది. రైతు సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసిన 'రైతుబంధు'ను ఎగ్గొట్టడాన్ని నిరసిస్తూ పార్టీ నాయకులు పోరుబాట పట్టారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆదివారం రాస్తారోకో, ధర్నాలు చేశారు. పలు చోట్ల రేవంత్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. నిధులు వెంటనే విడుదల చేసి, రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.



పాలకుర్తి : పుట్నూర్‌లో సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఓదెల: సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్ఎస్ పోరుబాట

- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఎగవేతపై మండిపడ్డ బీఆర్ఎస్ శ్రేణులు
- జిల్లా వ్యాప్తంగా ధర్నాలు, రస్తారోకోలు
- పలు చోట్ల సర్కారు దిష్టిబొమ్మల దహనం



కమాన్‌పూర్ : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



సుల్తానాబాద్ : రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మంథని : ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎగోలపు శంకర్‌గౌడ్



కాల్వశ్రీరాంపూర్ : రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంథని, అక్టోబర్ 20: రైతులను ఏడ్పిస్తున్న కాంగ్రెస్‌కు రైతుల ఉసురు తాకుతుందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎగోలపు శంకర్‌గౌడ్, సీనియర్ నాయకుడు శంకర్‌లాల్ అన్నారు. రైతులకు రైతు భరోసా ఇవ్వలేమని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చేసిన ప్రకటనను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు.. బీఆర్ఎస్ నాయకులు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, బీఆర్ఎస్ నాయకులు వేముల లక్ష్మయ్య, పెగడ శ్రీనివాస్, కనవేన శ్రీనివాస్, ఆకుల రాజబాపు, రోడ్డ శ్రీనివాస్, ఆరెపల్లి కుమార్, మల్లయ్య, పుట్ట రామయ్య, మల్లయ్య, షేక్ బాబు, గువ్వల రాజు, ఇసంపల్లి బాపు, సదానందం, శ్రీనివాస్ ఉన్నారు.

**'నమస్తే తెలంగాణ' పత్రికను ప్రదర్శిస్తూ ..**

నిజాలను నిర్భయంగా రాస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న 'నమస్తే తెలంగాణ' దినపత్రికను ప్రదర్శిస్తూ బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారు. రైతులకు రైతు భరోసా ఇవ్వలేమని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చేసిన ప్రకటనను నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా, నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంతో పాటు రాష్ట్రంలో వివిధ వర్గాల ప్రజలు పడుతున్న ఇబ్బందులపై ఆదివారం నమస్తే తెలంగాణ ప్రచురించిన కథనాలను బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శంకర్‌గౌడ్ ప్రదర్శించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న 'నమస్తే తెలంగాణ'ను అభినందించారు.

**పుట్నూర్‌లో సీఎం దిష్టిబొమ్మ దహనం**

పాలకుర్తి, అక్టోబర్ 20 : పుట్నూర్ చౌరస్తాలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు అల్లం రాజయ్య, వేలుప్ల పున్నంసాగర్, కొప్పురాజేశం, ఎండీ సర్వర్‌పాష, గుళ్ల శ్యాంసుందర్, నరేశ్, గుండా దేవేందర్, భూమయ్య, కొమురేల్లి, చిన్ననర్సయ్య, చొప్పదండి భూమయ్య, మదాసు శంకర్, బాలరాజు, పుట్టరాజేందర్, ఐలేశ్‌యాదవ్, కాసర్ల ఆశాలు, ఉదయ్‌కుమార్, మామిడాల గట్టయ్య, జట్‌పట్ సమ్మయ్య, మల్లయ్య, కొమురయ్య పాల్గొన్నారు.



ఎలిగేడు : నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు



మంథని: అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకుల నిరసన

**సుల్తానాబాద్‌లో రాజీవ్ రహదారిలో..**

సుల్తానాబాద్, అక్టోబర్ 20 : సుల్తానాబాద్‌లో రాజీవ్ రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, నాయకులు పాల రామారావు, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, మోలుగూరి అంజయ్య గౌడ్, తిప్పారపు దయాకర్, తాళ్లపెల్లి మనోజ్‌గౌడ్, జూపెల్లి సందీప్‌రావు, దీకొండ భూమేశ్, బోయిని రాజమల్లయ్య, బాపురావు, తిరుపతి, సాజిద్ తదితరులు ఉన్నారు.

**కరీంనగర్-రాయపట్నం రహదారిలో..**

ధర్మారం, అక్టోబర్ 20 : మండల కేంద్రంలో కరీంనగర్-రాయపట్నం రహదారిపై బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షుడు శ్రీధర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ఫ్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, జడ్పీ, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ సలామొద్దీన్, ఏఎంసీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య, ఎండీ రఫీ, మాజీ ఎంపీటీసీలు మిట్ట తిరుపతి, దాడి సదయ్య, పార్టీ అనుబంధ మండలాధ్యక్షుడు గుజ్జేటి కనకలక్ష్మి, దేవి నళినీకాంత్, దేవి వంశీకృష్ణ, అజ్మీరా మల్లేశం, నాయకులు కాంపల్లి చంద్ర శేఖర్, పెంచాల రాజేశం, మిట్ట భరత్, గంధం రవీందర్, దేవి రాజేందర్, సంకసాని సతీష్ రెడ్డి, ఐత వెంకట స్వామి, గుర్రం తిరుపతి, సల్వాజీ మాధవరావు, ఆవుల శ్రీనివాస్, ఎండీ అజాం, ఆవుల వేణు, ఆవుల లత, కాంపల్లి అపర్ణ, రేగుల లక్ష్మి, మార్క సంధ్య, నార ప్రేమ్‌సాగర్, కొత్త మోహన్, గంధం తిరుపతి, అజ్మీరా తిరుపతి, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

**కాల్వశ్రీరాంపూర్‌లో ..**

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్ 20 : కాల్వశ్రీరాంపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ నాయకులు నిదానపురం దేవయ్య, ఆకుల స్వామి వివేక్‌పటేల్, పుప్పాల నాగార్జునరావు, జెట్టి దేవేందర్, మాదాసి రాంచంద్రం, కదురు సతీశ్, కొల్లూరి రాజమల్లు , నూనేటి కుమార్, కూకట్ల నవీన్, తాత సాయికుమార్, కుంట శ్రీకాంత్, గొడుగు మల్లయ్య, సదయ్య, రాజు, సువర్ణ బిట్టు, రవి పాల్గొన్నారు.

**ఎలిగేడు మండలకేంద్రంలో..**

ఎలిగేడు, అక్టోబర్ 20 : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు ప్లకార్డులు పట్టుకుని ఆందోళన చేశారు. మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతీమోహన్‌రావు, పార్టీ మండలాధ్యక్షుడు రాంరెడ్డి, మాజీ సర్పంచ్ కొండయ్య, నాయకులు కాంపెల్లి బాపయ్య, శ్రీనివాస్‌రెడ్డి, పోశాలు, రాము, అజేయ్, సాయి, తిరుపతి పాల్గొన్నారు.

**ఓదెలలో..**

ఓదెల, అక్టోబర్ 20 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు రోడుపై నిరసన తెలిపారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మాజీ జడ్పీటీసీ గంట రాములు, మాజీ సర్పంచ్‌లు ఏ రాజిరెడ్డి, ఆరెల్లి మొండయ్యగౌడ్, నాయకులు బోడకుంట నరేశ్, బండారి ఐలయ్య, రౌతు జలపతి, కనికిరెడ్డి సతీశ్, మద్దెల శ్రీనివాస్, రాచర్ల కుమార్, బోగె సదానందం, పీ రమేశ్, మ్యాకల వెంకటేశ్, మద్దెనవేని రవి, జోంగోని వెంకటేశ్‌గౌడ్, కే రాజేశం తదితరులున్నారు.

**అంబేద్కర్ విగ్రహానికి వినతి..**

కమాన్‌పూర్, అక్టోబర్ 20 : మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. రాబోయే కాలంలో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, మాజీ ఎఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, మాజీ సర్పంచ్ కొండ వెంకటేశ్, మాజీ ఉప సర్పంచ్ సాయికుమార్, నాయకులు నీలం శ్రీనివాస్, పెండ్లి నారాయణ, కొయ్యడ రవి, బొల్లపెల్లి శంకర్‌గౌడ్, మధునయ్య, గట్టయ్య, రాజ్‌కుమార్, ఓదెలు, ఎద్దు రాజయ్య, చొప్పరి శ్రీనివాస్, పొట్ల సతీశ్ పాల్గొన్నారు.



ధర్మారం : కరీంనగర్-రాయపట్నం రహదారిపై రాస్తారోకో చేస్తున్న నాయకులు

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB.No. 26 of 2024
Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited, Ramagundam. ...Disputant
AND
BANDARI KUMARA SWAMY & Others ...Opponents

**NOTICE**

To,
O-1. BANDARI KUMARA SWAMY, S/o. MOGILI, H.No. 6-1-83/97, Prashanthi Nagar, Godavarikhani, Dist: Peddapalli.
O-5. BANDARI LAXMI, W/o. MOGILI, H.No. 6-1-83/97, Prashanthi Nagar, Godavarikhani, Dist: Peddapalli.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB.No. 30 of 2024
Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited, Ramagundam. ...Disputant
AND
DADI MURALI & Others ...Opponents

**NOTICE**

To,
O-1. DADI MURALI, S/o. D. POCHAM, H.No. 4-6-422/1, Annapurna Colony, NTPC, Jyothi Nagar, Dist: Peddapalli.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB.No. 28 of 2024
Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited, Ramagundam. ...Disputant
AND
DOMMETI SRINIVAS & Others ...Opponents

**NOTICE**

To,
O-1. DOMMETI SRINIVAS, S/o. SATHYANARAYANA, Qr.No. T2-819, Thilak Nagar, Godavarikhani, Dist: Peddapalli.
O-3. SEGONDA SAMMAIAH, S/o. POCHALU, Qr.No. T2-836, Thilak Nagar, Godavarikhani, Dist: Peddapalli.
O-4. MOHAMMAD SHAMSHER PASHA, S/o. RAJ MOHAMMAD, Qr.No. T2-1072, Thilak Nagar, Godavarikhani, Dist: Peddapalli.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB.No. 34 of 2024
Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited, Ramagundam. ...Disputant
AND
ADLA ARUN KUMAR & Others ...Opponents

**NOTICE**

To,
O-2. JANAGAMA MALLESH, S/o. RAJAIAH, H.No. 18-3-77/9, Ganesh Nagar, Godavarikhani, Dist: Peddapalli.
O-4. BANDARI SAGAR, S/o. RAJAIAH, Qr.No. T2-205, Power House Colony, Godavarikhani, Dist: Peddapalli.
O-5. GANDLA HANUMAN KUMAR, S/o. RAJAIAH, Qr.No. MD-9/117, Pothana Colony, 8 Incline Colony, Godavarikhani, Dist: Peddapalli.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB.No. 29 of 2024
Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited, Ramagundam. ...Disputant
AND
KUPPA RAJESHWARI & Others ...Opponents

**NOTICE**

To,
O-1. KUPPA RAJESHWARI, W/o. K. JAYARAM, H.No. 2-43/2, KK Nagar, 8 Incline Colony, Godavarikhani, Dist: Peddapalli.
O-2. IYTABATTULA RAVI KUMAR, S/o. SATYAM, Qr.No. T2-469, 8 Incline Colony, Godavarikhani, Dist: Peddapalli.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ABR.No.M/KA 539 of 2024
Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited, Ramagundam. ...Disputant
AND
BADDAPURI KESHAIAH & Others ...Opponents

**NOTICE**

To,
O-4. RAMAGIRI ANJANEYULU, S/o. POSHALU, H.No. 18-3-61/3, Ganesh Nagar, Godavarikhani, Dist: Peddapalli.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB.No. 40 of 2024
Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited, Ramagundam. ...Disputant
AND
JANAGAMA LATHA & Others ...Opponents

**NOTICE**

To,
O-3. JANAGAMA MALLESH, S/o. RAJAIAH, H.No. 18-3-77/9, Ganesh Nagar, Godavarikhani, Dist: Peddapalli.
O-6. ELAKAPALLI PRAVEEN, S/o. RAJAIAH, Qr.No. D-554, Gandhi Nagar, Godavarikhani, Dist: Peddapalli.
O-7. MANTHANI KRISHNA, S/o. MALLAIAH, H.No. 14-5-852, Jawahar Nagar, Godavarikhani, Dist: Peddapalli.
O-9. REVELLI SRINIVAS, S/o. LINGAIAH, Beside-Qr.No. T2-201, Near Stadium, Jawahar Nagar, Godavarikhani, Dist: Peddapalli.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB.No. 38 of 2024
Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited, Ramagundam. ...Disputant
AND
MENDA RAJITHA & Others ...Opponents

**NOTICE**

To,
O-1. MENDA RAJITHA, W/o. D. MURALI, H.No. 4-6-422/1, Medipalli, NTPC, Jyothi nagar, Dist: Peddapalli.
O-3. DADI NARSAIAH, S/o. POCHAIAH, Qr.No. B-11/84, PTS, NTPC, Jyothi nagar, Dist: Peddapalli.
O-6. DADI MURALI, S/o. POCHAM, H.No. 4-6-422/1, Medipalli, NTPC, Jyothi nagar, Dist: Peddapalli.
O-7. ELUPULA NAGARAJU, S/o. BUCHAIAH, Qr.No. MD-4/49, Pothana Colony, 8 Incline Colony, Godavarikhani, Dist: Peddapalli.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

## ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య



సంధ్య (ఫైల్)

పాలకుర్తి, అక్టోబర్ 20 : మండలంలోని పుట్నూర్‌కు చెందిన చెలిమేటి సంధ్య(30) ఆదివారం ఉదయం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. వివరాలు పుట్నూర్ గ్రామానికి చెందిన చెలిమేటి సత్యనారాయణతో 2015న వివాహం జరిగింది. మృతురాలి అన్న ఎం రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గతేడాదిగా సంధ్య ఫిట్స్‌తో బాధపడుతోందని, దీంతో మనోవేదన చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపాడు. మృతురాలికి కూతురు ఉంది. సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ స్వామి తెలిపారు.

## పట్టణ అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 20 : పెద్దపల్లి పట్టణాభివృద్ధే ధ్యేయమని ఎమ్మెల్యే విజయరమణారావు పేర్కొన్నారు. ఆదివారం 19, 23, వార్డుల్లో టీయూఎఫ్ఐడీసీ నిధుల ద్వారా మంజూరైన నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, షెడ్ కాంపోండ్ వాల్స్, నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం 15,16,17, వార్డు చందపల్లిలో జరిగిన బొడ్రాయి, పోచమ్మ అమ్మవారు ప్రతిష్ఠాపన, శ్రీ భూలక్ష్మి, మహాలక్ష్మి గ్రామ శిల(బొడ్రాయి) పోచమ్మ బోనాల్లో పాల్గొని బోనంమెత్తారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, నెత్తెట్ల స్వరూప-కొమురయ్య, రాజం మహంతకృష్ణ, భూతగడ్డ సంపత్, తూముల సుభాశ్‌రావు, నాయకులు జడల సురేందర్, బోడ్డుపల్లి శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపనకు చేస్తున్న ఎమ్మెల్యే

## అల్లూరులో బొడ్రాయి ఉత్సవ కమిటీ ఎన్నిక

యైటింక్లయిన్ కాలనీ, అక్టోబర్ 20: రామగుండం నగర పాలక సంస్థ 18వ డివిజన్ అల్లూరులో బొడ్రాయి మహాలక్ష్మి, భూలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠాపనకు ఉత్సవ కమిటీని ఆదివారం కార్పొరేటర్ బీ అంజలీ దేవి, భూమయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కార్పొరేటర్ అంజలీదేవి, ఉపాధ్యక్షులుగా రాయమల్లు, వీ సత్యనారాయణ, ఎం రాజిరెడ్డి, రవిగౌడ్, డీ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రాజిరెడ్డి, కోశాధికారిగా భూమయ్యను ఎన్నుకున్నట్లు తెలిపారు.

**సవరణ**

తేది. 20-10-2024 రోజున నమస్తే తెలంగాణ దినపత్రిక, పెద్దపల్లి జిల్లా ఎడిషన్‌లో నోటీస్ ప్రకటనలో ARB No. 14 of 2024 లో KANIKIREDDY SADAIA S/o. K. LAL అని తప్పుగా ప్రచురించడమైనది. దానిని KANIKIREDDY SADAIAH గా సరిచూసుకోగలరు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB.No. 36 of 2024
Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited, Ramagundam. ...Disputant
AND
BALASANI SRINIVAS & Others ...Opponents

**NOTICE**

To,
O-1. BALASANI SRINIVAS, S/o. MONDAIAH, H.No. 1-32, KK Nagar, Vill: Venkatrao Palle, Mdl: Ramagiri, Dist: Peddapalli.
O-2. IYTABATTULA RAVI KUMAR, S/o. SATYAM, Qr.No. T1-479, 8 Incline Colony, Godavarikhani, Dist: Peddapalli.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB.No. 31 of 2024
Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited, Ramagundam. ...Disputant
AND
PAIDIPELLI SRINIVAS & Others ...Opponents

**NOTICE**

To,
O-4. BANDARI MAMATHA, D/o. B. RAJAMALLU, H.No. 21-1-78/1/A/1, Chandrababu Naidu Colony, Godavarikhani, Dist: Peddapalli.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

## మాజీ మంత్రి పరామర్శ

జూలపల్లి, అక్టోబర్ 20 : కుమ్మరికుంట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు తమ్మడవేని మల్లేశంయాదవ్ తల్లి భీమమ్మ (80) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులతో కలిసి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, నాయకులు కుంట రాజేశ్వర్‌రెడ్డి, కామ రాజు, కొత్త శ్రీధర్, కొత్త రాజు, దొంత తేజ, నల్లతీగల సతీశ్, కొత్త రాజు, ఆవుల గోపాల్ ఉన్నారు.

## ఇద్దరి అరెస్ట్..

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 21 : డ్రగ్ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శనివారం పోలీసులు పెట్రోలింగ్ చేయగా, ఇద్దరు యువకులు మిలీనియం క్వార్టర్స్ ఏరియాలో చెట్ల పొదల్లో రాత్రి 9 గంటల సమయంలో గంజాయి తాగుతుండగా, అరెస్ట్ చేసినట్లు గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం వన్‌టౌన్‌లో సీఐ అరెస్ట్ వివరాలను వెల్లండించారు. పట్టుబడిన ఇద్దరి నుంచి 80 గ్రాముల గంజాయి, బైక్, రెండు సెల్‌ఫోన్లను సీజ్ చేశామన్నారు. వారిలో ఒకరు హైదరాబాద్ బాలనగర్‌కు చెందిన వ్యక్తి నుంచి 250 గ్రాముల గంజాయిని తీసుకువచ్చినట్లు వారు అంగీకరించారన్నారు. వారిపై కేసునమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

## సీనియర్లకు ప్రాధ్యానత ఇవ్వాలి

గోదావరిఖని, అక్టోబర్ 21: సింగరేణిలో డిప్యూటేషన్లపై సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం హెచ్ఎంఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. సంస్థలో ఏండ్ల తరబడి పనిచేస్తున్న సీనియర్ కార్మికులకు సర్ఫేస్‌లో డిప్యూటేషన్‌పై అవకాశాలు కల్పించకుండా జూనియర్ కార్మికులకు ఇవ్వడం సమైందికాదన్నారు. హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి రియాజ్ అహ్మద్, రాజనర్సు తదితరులున్నారు.

## అ'పూర్వ' సమ్మేళనం

ఓదెల, అక్టోబర్ 20 : కొలనూర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 2003-04లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో సమ్మేళనం నిర్వహించారు. ముందుగా ఆనాటి ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఉల్లాసంగా గడిపారు.



పూర్వ విద్యార్థులు

## ఉమ్మడి జిల్లా ఫుట్‌బాల్ విజేత జట్టు పెద్దపల్లి

యైటింక్లయిన్ కాలనీ, అక్టోబర్ 20: స్థానిక అబ్దుల్ కలాం స్టేడియంలో ఎస్‌జీఎఫ్ అండర్-14 బాలురు, బాలికల ఫుట్‌బాల్ పోటీల్లో పెద్దపల్లి జట్టు విజేతగా నిలిచింది. కాగా, ఆదివారం జరిగిన ఈ పోటీల్లో పెద్దపల్లి మాలుర జట్టు 2-1 స్కోర్‌తో కరీంనగర్ జట్టుపై విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. అలాగే బాలికల విభాగంలో పెద్దపల్లి జట్టుపై కరీంనగర్ బాలికల జట్టు విజయం సాధించింది. ఈ పోటీలు పెద్దపల్లి, కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల నుంచి సుమారు 170 మంది బాల బాలికలు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్ పోటీలను ప్రారంభించగా, ముఖ్యతిథిగా జక్కుల దామోదర్, పీఈటీలు శ్రీనివాస్, శేఖర్, సత్యనారాయణ, సాయికుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో స్పందన పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ రావు, ట్రస్మా ఉపాధ్యక్షులు టంగుటూరి రాజయ్య, శంకరయ్య, నక్క శ్రీనివాస్, సోమశేఖర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులతో భారీ వర్షం

**నేల వాలిన వరిపంట పొలాలు**



నేలకొరిగిన వరి పంటను చూపుతున్న రైతులు

ముత్తారం, అక్టోబర్ 20 : శనివారం రాత్రి ఈదురుగాలులతో కురిసిన వర్షానికి వరి పంట నేలకొరిగింది. మండలంలోని ఓడేడు గ్రామ రైతు కట్కూరి నర్సింహారెడ్డి చెందిన సుమారు పదెకరాల వ్యవసాయ భూమిని అదే గ్రామానికి చెందిన నరాల శ్రీనివాస్, సోమవారపు భూమయ్య భూమిని కౌలు తీసుకొని వరి సాగు చేయగా, వర్షానికి వరి మొత్తం నేల మట్టమైంది. అలాగే అదే గ్రామంలో అల్లాడి మాధవ్ రావు, కందుల మల్లయ్య, సూదాటీ మనోహర్ రావు, తీగల రాజుశ్వర్ రావుతో పాటు మరి కొంతమంది పంట పొలాలు పూర్తిగా నేల మట్టమయ్యాయి. ప్రస్తుతం పంట కోత దశలో ఉన్న వరి పంట నేల వాలిపోవడంతో రైతులు నష్టపోయామని విలపిస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

## దీక్షలు జయప్రదం చేయండి

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 20 : రాష్ట్రంలో పనిచేస్తున్న గ్రామ పంచాయితీ సిబ్బందికి రావాల్సిన బకాయిలు విడుదల చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు అన్నారు. ఆదివారం సీఐటీయూ కార్యాలయంలో పంచాయతీ సిబ్బంది, కార్మికుల జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యంరావు మాట్లాడుతూ సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 5, 6న ఇందిరా పార్కు వద్ద చేపటే 48 గంటల దీక్షను జయప్రదం చేయాలని కార్మి కులను కోరారు. సీఐటీయూ వర్కింగ్ అధ్యక్షుడు రవీందర్, కార్యదర్శి ఎండీ ఖాజా, నాయకులు లచ్చయ్య, శ్రీనివాస్, తిరుపతి, నరేశ్, రాజయ్య, దేవేందర్, లక్ష్మణ్, అశోక్, నాగయ్య పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

కమాన్‌పూర్, అక్టోబర్ 20 : సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కొట్టె ప్రసాద్ సూచించారు. మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల నిర్మూళనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేలా అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు ట్రోల్ ఫ్రీ నంబర్ 1930కు డయల్ చేయాలని చెప్పాలని సూచించారు.

## కాంగ్రెస్ నాయకుడి సస్పెన్షన్

ధర్మారం,అక్టోబర్ 20 : మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామ పార్టీ నాయకుడు ఎర్రం సంజీవ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంజీవ్ సోషల్ మీడియా వేదికగా పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆయన వివరించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ ఠాకూర్ ఆదేశాల మేరకు సంజీవ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు తిరుపతి రెడ్డి తెలిపారు.

## 'మన ఊరు-మన జ్యోతి' విజయవంతం చేయాలి

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్20: ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టిన 'మన ఊరు-మన జ్యోతి' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు లింగమల్ల శంకర్ కోరారు. కాల్వశ్రీరాంపూర్‌లో ఆదివారం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు. నాయకులు సమ్మయ్య, మాదాసి రాంచంద్రం, ఉమామహేశ్వర్, లింగమూర్తి, రమేశ్ ఉన్నారు.

## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

కమాన్‌పూర్, అక్టోబర్ 20: మండల కేంద్రానికి చెందిన గర్రెపెల్లి వెంకటేశ్ గౌడ్ గీత కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం వెంకటేశ్ ఈత చెట్టు ఎక్కే క్రమంలో కాలుజారీ కింద పడిపోయాడు. దీంతో తీవ్రంగా గాయపడ్డాడు. తోటి కార్మికులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కమాన్‌పూర్ గౌడ సంఘం అధ్యక్షుడు నర్సయ్య గౌడ్, సంఘం నాయకులు కోరారు.

## చిన్ననాటి స్నేహితుల ఆర్థిక సాయం

ధర్మారం,అక్టోబర్20: చిన్ననాటి మిత్రుడు ఆపదలో ఉండగా అతడితో చదువుకున్న టెన్త్ క్లాస్ మిత్రులు తమకు తోచినంత సాయం చేసి అండగా నిలిచారు. వివరాల్లో వెళ్తే.. మండలంలోని ఎర్రగుంటపల్లికి చెందిన కొడిచెర్ల స్వామి బైక్ మెకానిక్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కాగా, ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమయ్యాడు. సమాచారం తెలుసుకున్న చిన్ననాటి మిత్రులు మానవతా దృక్పథంతో స్పందించారు. వారి వాట్సాప్ గ్రూపులో స్వామి పరిస్థితిని వివరించి సాయం అందించాలని సంకల్పించి రూ. 20 వేలు ప్రోగు చేసి, బాధిత కుటుంబానికి అందజేశారు. గుంత సతీష్,నారా రాజేందర్, చింతల రాజు, సతీష్ ఉన్నారు.

## ప్రభుత్వానికి గుణపాఠం చెబుతాం

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్ 20 : నిరుద్యోగులపై లాఠీచార్జి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెపుతామని జేఎన్‌టీయూహెచ్ జేఏసీ కన్వీనర్ ఆకుల స్వామి వివేక్‌పటేల్ అన్నారు. కాల్వశ్రీరాంపూర్‌లో ఆయన మాట్లాడారు. గ్రూప్-1 పరీక్షను వాయిదా వేయాలని అభ్యర్థులు నిరసన కార్యక్రమం చేపడితే పోలీసులు వారిపై లాఠీచార్జి చేయడం సిగ్గుచేటన్నారు.